# నెల ఆఖరిరోజు::

రచన:
సులోచన

సూర్యుడు ఇంకా ఉదయించలేదు. ఉదయించక పోయినా మంచంమీదనుంచి లేవక తప్పదు. ఉదయించిన తరువాతకూడా కొంతమంది నిద్రపోతారు. వాళ్లతో తమకు సామ్యమా? అంటుంది కాంతారావు భార్య. అసలు అటువంటివాళ్లంటే ఆమెకు తగని మంట. పిల్లల్నికూడా నిద్రపోనివ్వదు—సూర్యుడు ఉదయించాక.

కాంతారావు నిద్రనుంచి లేచాడు.

ఆ రోజు ఎన్నో తారీఖో అతనికి బాగా జ్ఞాపకం. చాలీచాలని జీతం తెచ్చుకొనే ఉద్యోగస్థునికి నెల చివరిరోజుల తారీఖులు క్యాలెండరు చూసే పని లేకుండానే గుర్తు ఉంటాయి. జైల్లోంచి బయటపడేవాడు రోజులు లెక్కపెట్టుకున్నట్టు—వాళ్లూ దారిద్ర్యం అనే చీకటి గహ్వరంలోంచి తాత్కాలికమైన విడుదలను పొందేందుకు రోజుల్ని లెక్కపెట్టుకోవటం కద్దు.

కాంతారావు నిద్రనుంచి లేచి, ముఖం అద్దంలో చూసుకోకుండానే—పండ్లపొడి డబ్బా తీసికొని బావి దగ్గరకు వెళ్లాడు.

పాపాయి కేరింతలుకొడుతూ తండ్రిదగ్గరకు వొచ్చేందుకు నేలమీద పాకుతున్నాడు. వాడి అవస్థ చూడలేక రెండో పిల్లవాడు వాడ్ని చంకన వేసుకున్నాడు. అయినప్పటికీ వాడు తండ్రికేసిచూస్తూ నవ్వుతున్నాడు.

తల్లి పొయ్యిలో నిప్పు రాజేస్తోంది.

పెద్దపిల్ల బయట లేసిఊడుస్తోంది.

సూర్యుడు ఉదయించాడు. ఎండ కిటికీలోంచి గదిలోకి పడుతోంది. కాంతారావు ముఖం కడుక్కొని గదిలోకి వొచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

భార్య కాఫీనీళ్లు పొయ్యిమీద పెట్టి భర్త ఉన్న గదిలోకి వొచ్చింది.

'ఏమండీ! చిల్లరడబ్బులేమైనా ఉన్నాయా?'

కాంతారావు భార్య వంక 'ఎందుకు?' అన్నట్టు చూశాడు.

ఇంట్లో అముదం లేదు. ఎండు మిరపకాయలు, చింతపండు, ఉప్పు కూడా లేవు. ఇవాళ వంట చేయటం ఎట్లా?''

ఆవేళ నెల ఆఖరిరోజని ఆమెకు తెలుసు. నెలఆఖరిరోజున మామూలు ఉద్యోగస్థునిదగ్గర డబ్బు ఉండదనే విషయం తెలియక కాదు. కాని కాంతారావు దగ్గర నెల ఆఖరిరోజునకూడా దాదాపు అయిదు రూపాయలవరకూ వుంటూ ఉంటాయి. ఆ ఉద్దేశ్యంతోనే ఆమె నోరుతెరచి అడగటం జరిగింది. అదీగాక నిన్న భర్త జేబులో ఐదు రూపాయల కాగితం ఉండటాన్నికూడా ఆమె నేత్రపర్వంగా చూసింది. అటువంటప్పుడు అడగటంలో తప్పు ఏముంది?

'చిల్లర లేదు' అన్నాడు కాంతారావు గంభీరంగా.

'మరి ఎట్లా?' అంతకంటె గంభీరమైన ముఖం పెట్టింది కాంతారావు భార్య.

'సరే, అబ్బాయిని పంపు సంచీ ఇచ్చి' కాంతారావు కుర్చీలోంచి లేచాడు. రెండోపిల్లవాడు సంచీపట్టుకొని తండ్రివెంటే బయలుదేరాడు.

ఆ వీధి చివర కోమటి కనకయ్య దుకాణం ఒకటి ఉంది. ఆ పేటలో అదొక్కటే చిల్లరకొట్టు. కాంతారావు నెల మొదటివారంలోనే పెద్దబజారు కొట్లలో నెలకు సరిపోను సరుకులు తెచ్చుకుంటాడు. ఇక ఎప్పుడన్నా అవసరాలొస్తేతప్ప కనకయ్య కొట్టుకు వెళ్లడు. ప్రస్తుతం కాంతారావు దగ్గర చిల్లికానీ లేదు. నిన్ననే అయిదు రూపాయలు ఒక మిత్రునికి పాతబాకీక్రింద అత్యవసరమైన పరిస్థితుల్లో ఇచ్చాడు. మరి ఎట్లాగ? కనకయ్య అప్పుగా యిస్తాడో లేదో! తను ఎన్నడూ అప్పుగా తీసుకోలేదు. ఏం చేయటం? ఆలోచిస్తూ కనకయ్య కొట్టుదగ్గరకు చేరుకున్నాడు. అప్పుడే ఎవరో ఒకవ్యక్తి కొబ్బరినూనె పోయించుకొని ఆరుఅణాలన్నర యిచ్చివెళ్లాడు.

కాంతారావు కావాల్సిన సరుకులు చెప్పాడు. కనకయ్య పొట్లాలుకట్టి సంచిలో పెట్టాడు. కాంతా

రావు కొడుకు సంచీని భుజానికి తగిలించుకున్నాడు ఇంటికి వెళ్ళేందుకు. కాంతారావు ప్రక్క జేబులో చేయి పెట్టి—

'మొత్తం ఎంత అయిందీ!' అన్నాడు తీవ్రగా.

'రూపాయి బేడా అర్ధణా!'

'అయితే సరే! నీదగ్గర చిల్లర ఉందా!'

'ఎంతదీ!'

"పది రూపాయలది."

కనకయ్య గల్లాపెట్టె ఒకసారి కదిలించి చూసి, క్రింది పెదమ విరిచి—

"లేదండీ! పోనీ, సాయంత్రం అబ్బాయిచేత పంపించండి." అన్నాడు.

పాచిక పారినందుకు కాంతారావు మనసులో అమితంగా ఆనంద పడ్డాడు వెంటనే ఇంటికి వొచ్చాడు. భార్య కాఫీ ఇచ్చింది. త్రాగి కప్పు క్రింద పెట్టాడు.

కాంతారావు మనస్సు హాయి అనిపించింది. నెల ఆఖరి రోజున సంభవించే ఉపద్రవాలలో తను ఒక ఉపద్రవాన్నుంచి తప్పించుకున్నాడు.

రెండో పిల్లవాడు పుస్తకాలు చేతిలో పుచ్చుకొని బళ్ళోకి వెళ్లేందుకు తయారైనవాడై దిక్కులు చూస్తూ తండ్రి ఎదుట నిలబడ్డాడు కాంతారావు కొడుకు ఏదో అడగటానికి ముఖమోట పడుతున్నాడని గ్రహించాడు.

"ఏం కావాలిరా!"

"పంతులుగారు...జీతం...తీసుకు రమ్మన్నారు."

"అప్పుడే నెల అయిందిరా!" కసురుకున్నాడు కాంతారావు.

అయిందన్నట్టు వాడు తల ఆడించాడు.

"నెల ఏతారీఖుతో అవుతుంది."

"ఇరవై అయిదో తారీఖుతో—"

"ఊఁ! ఎంత జీతం?"

"మూడు రూపాయలు."

*When in Bangalore*

STAY AT

SASTRY'S HOTEL & RESTAURANT

89, CHICKPET : : BANGALORE CITY.

FAMOUS BOARDING & LODGING HOUSE

★

For Tasty Meals & Comfortable Stay

TAJMAHAL HOTEL

GANDHINAGAR : : BANGALORE CITY.

AND

HOTEL AMBASSADOR

Opp. RACE COURSE

No. 5, CRECENT ROAD BANGALORE.

EUROPEAN STYLE & BAR ATTACHED

"చిల్లర లేదన్నాడని మీ పంతులుతో చెప్పు."

కాంతా రావు రెండో పిల్లవాడు చీమనడకతో బళ్ళోకి వెళ్ళాడు. మరికొన్ని నిమిషాల అనంతరం పుస్తకాలు చేత్తోపట్టుకొని పెద్ద పిల్ల వొచ్చి నిలబడింది.

"ఏం కావాలమ్మా!" అన్నాడు కాంతా రావు బలవంతాన సహనాన్ని పెంచుకుంటో.

"ఒక పెన్సిలు కావాలి నాన్నా!"

"ఇవాళ చిల్లరలేదమ్మా! రేపు కొనుక్కుందివిగానిలే!"

ఏమన లేక ఆ పిల్ల సాగారి పోయింది.

కాంతా రావు నిట్టూర్పు విడుస్తూ కుర్చీలో కూర్చుండిపోయాడు. నెలలో ఆఖరీరోజు... ఈ రోజు జీవితం తనకి కొత్తకాదు. కాని ఇవాళ ఏమిటో అంతావిసుగ్గా ఉంది ఇట్లా ఈ విధంగా తను ఎంకమంది? ఎన్ని అబద్ధాలు చెప్పాలో అవతల వాళ్ల అగత్యాలను వాయిదా వెయ్యాలో...కనీసం ఆ రామచంద్రం కనవడినా బాగుండు. తనకి ఇవ్వవలసిన పది రూపాయలు ఇచ్చివేయొచ్చు. వాడెందుకు కనబడుతాడు? నెలలో ఆఖరిరోజని వాడికిమట్టుకు తెలియదూ!

"బాబుగారూ..." పాలమనిషి వొచ్చి నిలబడింది.

"రేపు మా చిన్నమ్మాయిని అత్తగారి ఇంటికి పంపుతున్నాను.ఒక అయిదురూపాయలుంటే సర్దండి."

"ఏదీ నా దగ్గిర చిల్లరలేదు. పెద్దనోటు ఉంది. రేపు ఉదయం కనబడు."

పాల మనిషి ఏం మాట్లాడలేక పోయింది. కాళ్లీడ్చుకుంటూ బయటికి వెళ్లింది.

పదిగంటలకు నాలుగు మెతుకులు తిని కాంతాగావు ఆఫీసుకు వెళ్లేందుకు గడపదాటి బజారుకొచ్చాడు. అట్లా వొచ్చీరావడంతో నీలకంఠేశ్వరరావు అగపడ్డాడు. కాంతరావు హృదయం కడబట్టింది. వెధవది తమ ఇనాళ ఎవరిముఖం చూశాడో లేచిన దగ్గర్నుంచీ అప్పులవాళ్ల కళ్ల బడటమే! నీలకంఠేశ్వరరావుకు పదిహేను రూపాయలు ఇవ్వాలి వాడి గుడ్డల కొట్లో బాకీ వేయించి ఒక చీర తెచ్చాడు భార్యకు.

"ఏమండీ కాంతారావుగారూ! ఆ బాకీ పంపించనే లేదు. మార్చిపోయారేమో!"

"లేదండీ చిల్లరలేదు. సాయంత్రం మార్చి మీ డబ్బు మీకిచ్చిపోతాను."

"సరే,"

కాంతారావు గబగబా నడవనారంభించాడు ఇంకా ఎవరేనా ఉన్నారా ఇట్లా బజార్లో నిలవబెట్టి గుడ్డలు విప్పదీస్తూన్నట్లు అడిగేవాళ్లు. మర్రిచెట్టు దగ్గరకు వెళ్లగానే కిళ్లీకొట్టు వెంకటస్వామి సంగతి జ్ఞాపకంవొచ్చి ఆ బజారు కేసి వెళ్లటం మానుకొని—మరోబజారున సాధ్యమైనంత త్వరలో అయిదు నిముషాలు ముందుగానే ఆఫీసుకు చేరుకున్నాడు.

"ఇవాళ అప్పుడే వొచ్చారేం బాబుగారూ!" అన్నాడు ఆఫీసు ప్యూను ముసలయ్య.

"ఏదో వొచ్చాను" నిర్లక్ష్యంగా జవాబు చెప్పాడు కాంతారావు. ఇంకా ఉద్యోగస్థులు ఎవ్వరూ రాలేదు. ముసలయ్య తన పనిచేయడం ఆపేసి కాంతారావు వంక అపేక్షగా చూస్తున్నాడు. అది గమనించిన కాంతారావుకు చెడ్డ చిరాకువేసింది.

"ఏం ముసలయ్యా అట్లానుంచున్నావు?"

"మిమ్మల్ని నిన్నటినుంచీ అడగాలనుకుంటున్నానండీ—"

"ఏవిషయాన్ని గురించి."

"విషయం ఏమీలేదు లెండి. వొచ్చేవారంలో మా అబ్బాయి పెళ్లి. మీరు కాస్త సహాయంచేయాలి. సుబ్రహ్మణ్యంగారినీ, ఆదినారాయణ రావుగారినీ, సోమయాజులు గారినీ అడిగాను వాళ్లు తలా రెండూ, మూడూ రూపాయలు ఇచ్చారు. మీరుకూడా మీకు తోచినంత..."

"ఓహో ...ఇవాళ్ల నాదగ్గర చిల్లరలేదు ముసలయ్యా రేపో ఎల్లుండో యిస్తానులే."

"సరేలెండి ఇంకా పెళ్లి వారంరోజులు ఉంది లెండి." తన పనిలో తాను నిమగ్నుడయ్యాడు ముసలయ్య.

పదిన్నరకు దాదాపు అందరు ఉద్యోగస్థులూ వొచ్చారు. ఎవరి పనుల్లో వారు నిమగ్నులయ్యారు. కాంతారావుకూడా తన పనిలో తాను ఉండిపోయాడు.

మధ్యాహ్నం ఇంటర్‌వెల్‌కు కాంతారావును, ఇద్దరు మిత్రులు కాఫీకి లాక్కెళ్ళారు. కాంతారావు వాళ్లతో పాటు కాఫీకి వెళ్ళేందుకు సంశయించాడు. కాని వాళ్లు వొదలిపెట్టలేదు. అతని భయం ఏమిటంటే— బిల్లు తను చెల్లించాల్సిన పరిస్థితి యేర్పడుతుందేమోనని. భయపడినట్టుగానే అటువంటి పరిస్థితే యేర్పడింది.

సర్వర్ బిల్లు డ్రాయర్ మీద వేసి వెళ్లాడు. ఆ బిల్లు ముగ్గురిమధ్యా పడి ఉంది. అందులో ఒక వ్యక్తి కాఫీ ఆలస్యంగా త్రాగుతున్నాడు. ఇంకొకతను కాఫీ త్రాగుతో బజారుకేసి చూస్తున్నాడు—యేదో వింతను చూస్తున్నట్టు. కాంతారావుకి యేం పాలుపోవటం లేదు. గతిలేక బిల్లు తీసుకున్నాడు. కాంతారావు బిల్లు తీసుకోగానే ఆలస్యంగా కాఫీ చప్పరించే మిత్రుడు గబుక్కున సెకండ్లమీద కాఫీ పూర్తిచేసి కప్పు డ్రాయరు మీద పెట్టాడు. బజారువంకచూచే మిత్రుడు గిరుక్కున తల ఇటు తిప్పాడు. కాంతారావుకు చెమట్లు కారుతున్నాయి బిల్లు చెల్లించటం ఎట్లా అని. ఆ అయ్యరు అప్పుఇచ్చే రకం కాదు. తీరా క్యాషియర్ దగ్గరకు వెళ్లి ఖాళీ జోబులు దులిపితే హాస్యాస్పదంగా ఉంటుంది. ఈ విపరీత విపత్కరమైన ఆపదనుంచి తప్పుకోవడం ఎలా?

‘వెళదామా?’ అన్నాడు ఒక మిత్రుడు లేవబోతూ.

కాంతారావు జేబంటి చేయిపెట్టి వెతుకుతూ— ‘బ్రదర్ చిల్లరలేదురా. వందరూపాయల నోటుఉంది’ అన్నాడు.

ఆ ఇద్దరూ ఒకరి ముఖాన్ని ఒకరు ఒకసారి చూసుకొని—అందులో ఒక మిత్రుడు కాంతారావు చేతిలోంచి ఆ బిల్లును తీసుకున్నాడు. లాటరీలో లక్ష రూపాయలువొచ్చినంత సంతోషమైంది కాంతారావుకి.

ఆ సాయంత్రం అయిదు గంటలకు ఆఫీసునుంచి బయటపడ్డాడు కాంతారావు. త్వరగా ఇంటికి చేరుకో


# THE ASIATIC GOVERNMENT SECURITY LIFE & GENERAL ASSURANCE CO., LTD.

**Regd. Office :—"PRITHVI BUILDINGS"**
**Kempegowda Road, Bangalore City.**

| | | |
|---|---|---|
| Paid-up Capital | ... | Rs. 10 Lakhs. |
| Total Assets Exceed | ... | Rs. 103 Lakhs. |

**TRANSACTS**

LIFE, FIRE, MARINE, MOTOR
AND
ALL OTHER CLASSES OF INSURANCE BUSINESS.

**CENTRAL OFFICE:**
**"PRITHVI BUILDINGS"**
**364-366, Netaji Road, Madras-I.**

ASIATIC AFFORDS ABSOLUTE ASSURANCE.

వాలనే ఉద్దేశ్యంతో గబగబ నడవనారంభించాడు. సెంటర్ లోకి రాగానే అతనికి హఠాత్తుగా రామచంద్రం అగుపించాడు. అతనిలో సంతోషం ఒక్కసారి ఉరకలత్తింది. వాడ్ని కేక వేశాడు.

'ఏం రా! ముఖం తప్పించి వెళుతున్నావు?'

'లేదురా, అవసరమైన పనిమీద వెళుతున్నాను.'

'సరే. ఆ పది రూపాయలమాట యేం చేశావు?'

'యే పది రూపాయలు?'

'జ్ఞాపకం లేదా?'

'ఓహో-ఊఁ! జ్ఞాపకం ఎందుకు లేదు. వంద రూపాయల నోటు ఉంది. మార్చి రేపు ఇస్తానులే. వస్తా.'

రాముచంద్రం వెళ్ళాడు.

ఆ జవాబు కాంతారావుకు చెంపమీద ఛెళ్ళున కొట్టినట్టుగా అయింది. నిజంగా వాడి దగ్గర వంద రూపాయల నోటు ఉందా? లేదా? తను నాటకం ఆడుతూన్నట్టు వాడూ నాటకం ఆడుతున్నాడా? అన్నట్టు వాడికీ ఇవాళ నెలలో ఆఖరిరోజేగా...

కాంతారావు మనస్సు కుంచుకుపోయింది. త్వరగా నడిచి ఇంటికి చేరుకున్నాడు. ఇంట్లో సందడిగా ఉంది. ఎవరో బంధువులు వొచ్చినట్టున్నారు. బంధువులే! కాంతారావుహృదయం ఒక్కసారి గాలిలో దీపంలాగ కొట్టుకుంది.

'బావా! ఇంత ఆలస్యంగా వొచ్చావేం?' శంకరంగాడు పలుకరించాడు. బావమర్దిని చూడగానే కాంతారావుకు సినిమాహాళ్లూ, అందులో ఆడే సినిమాలూ, రిక్షాలూ, జట్కాలూ, డ్రింక్ షాపూ, టీ దుఖాణమూ ఒక్కసారి కళ్లముందు తిరిగాయి. జేబులో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని తలచుకోగానే నిజంగా కళ్లు తిరిగినంత పనైంది కాంతారావుకు. బావమర్ది అసలు కేవలం సినిమాలు చూచేందుకే నెలకు ఒకటి రెండుసార్లు ఆ పల్లెటూరి నుంచి వొస్తాడు. మరి ఇవాళ ఎట్లా! వాడు మొట్టమొదట వేసిన ప్రశ్నలోకూడా 'ఇంత ఆలస్యంగా వొచ్చేవేం? సినిమాకు వేళకాలేదూ!' అన్న ధ్వని ఉంది. సినిమాకు తీసుకెళ్లంది వాడు వొదలిపెట్టడు.

'యేవే బజార్లో పనులుండి ఆగాను. సరే. నువ్వు ఎప్పుడొచ్చావు! అంతా కులాసేనా?'

"ఆఁ! అందరూ నిక్షేపంగా ఉన్నారు. యోగక్షేమాల విచారణ తరువాత కానీ ముందు సినిమా బయలుదేరు. భలే హిందీ సినిమా వొచ్చింది. ఆంధ్ర దేశములో ప్రథమ విడుదలట."

'బద్ధకంగా ఉంది. నేను రానులే. నువ్వు వెళ్లు అని అన్నావాడేముందు లాభంలేదు. ఆరోగం సినిమాకు వెళ్లితేనే పోతుందని వాదిస్తాడు. ఎంతోచక కాళీ జేబులతో కాంతారావు సినిమాకు వెళ్లేందుకు నిశ్చయించుకున్నాడు. ఎందుకు అతనికి అన్నీ చెడ్డ సమయాలే!

జట్కా చేసుకొని సినిమాకు వెళ్లారు.

కాంతరావు నడిచే వెళదామన్నాడు. కాని బావమర్ది ఒప్పుకోలేదు. అప్పటికే ఆరూ ముప్పైఅయిదు నిముషాలైంది. ఆరూ నలభైఅయిదు నిమిషాలకు ఆట మొదలెడతాడు. నడిచివెళితే ఆరూ యాభై నిముషాలకు గానీ చేరలేదు. మొట్టమొదటి స్వాగతం స్లైడునుంచీ చివరి 'సమాప్త' వరకూ పారుపోకుండా చూడాలనే మనస్తత్వం గలవాడు బావమర్ది. అంచాత జట్కా చేసుకు వెళదామని వాడు పట్టుపట్టాడు.

జట్కా వాడికి డబ్బులిచ్చేందుకు ఖాళీ జేబులో చేయిపెట్టి నోటి ఆయుధాన్ని ఉపయోగించాడు కాంతారావు.

"ఒరేయ్! చిల్లర ఉందట్రా."

"లేదండీ!"

"నేనిస్తాలే బావా?" అని బావమర్దే ఆపిపత్తు నుంచి కాంతారావును కాపాడాడు. ఇక మరుక్షణంలో కాంతారావుకు పట్టుకున్న ప్రశ్న సినిమా టెక్కట్లు నాఁటే కొంటాడా? లేక తనుకొంటాడని పచార్లు చేస్తాడా?

ఉక్కిరి బిక్కిరై బావమర్ది ముఖం కేసిచూడలేక కాంతరావు బయట గోడమీద ఉన్న సినిమా పోస్టర్ల వంక చూడ నారంభించాడు. మరి యేమనుకొన్నాడో యేమిటో మానవుడు - కాంతారావు బావ మర్ది రెండు కుర్చీ టిక్కెట్లు తీసికొని రావడానికి బుక్కింగు ఆఫీసు దగ్గరకు వెళ్లాడు. అంతా కనిపెడు

తూనే కాంతారావు సినిమా బొమ్మలు చూడటంలో సర్వమూ మర్చినట్టు నటించాడు - బావమర్ది టిక్కెట్లు తెచ్చి—

"రా బావా! లోపలకు వెళదాం?" అన్నాడు.

"టిక్కెట్లు తెచ్చావా?" ఆశ్చర్యాన్ని కనబరుస్తూ అన్నాడు కాంతారావు.

"ఆఁ!"

"నువ్వెందుకు తెచ్చావు? తె చ్చే వా డి ని గా" అన్నాడు కొంచెం కోపాన్ని తెచ్చి పెట్టుకొంటూ.

"ఎవరు తెస్తే యేంలే బావా!"

ఇద్దరు హాల్లోకి వెళ్లారు.

తొమ్మిది గంటల యాత్రై నిముషాలకు అందరితో పాటు బయటికొచ్చారు. కాంతారావు కాలినడకనే ఇంటికి దారి తీశాడు. బావమర్ది అవన్ని అనుసరించాడు.

కాంతారావుకు మనస్సంతా అనోరకమైన అశాంతితో కలవరంగా ఉంది. తెల్లవారలేచిన దగ్గర్నుంచి తను ఎన్ని అబద్ధాలు ఆడాడు? 'నా దగ్గర చిల్లర లేదు' అని ఎంతమందిని మోసంచేశాడు? భార్య, కోమటి కనకయ్య, రెండో పిల్లవాడు, పెద్ద పిల్ల, పాల మనిషి, నీలకంఠేశ్వరరావు, ముసలయ్య, ఇద్దరు మిత్రులూ, భావమర్ది—ఇంత మందిని మోసంచేశాడు? జేబులో చిల్లికానీ లేకుండా నెలలోని ఆఖరి రోజులో కలిగిన అవసరాలను గడుపుకొంటూ వొచ్చాడు. కాని యేంబ్రతుకు? అబద్ధాలు, నటన, మోసం, ఎదుట వాడిలో నమ్మకం కనిపించాలనే ఆవేశం, బాధ, ముందు ఏంజరుగుతుందనే భయమూ—ఇదంతా కేవలం సమాజంలో గౌరవాన్ని విలువనూ నిలవ బెట్టుకోవాలనేగా! యేం యిన్నిలక్షణాలతో కూడుకున్న గౌరవమూ, విలువా లేకపోతే! ఎవరైనా నోరు తెరిచి—'ఆ నోటు ఇట్లా ఇవ్వండి. చిల్లరనేనిస్తాను' అని అన్నట్లయితే తన గౌరవమూ, విలువా యేంకాను? నడిబజార్లోపడు అప్పగించి ఖాళీ జేబుల్లోంచి చెయ్యి దించవలసిందేగా!

కాని తను నీతిగా, నిజాలు తీగా ప్రవర్తించివుంటే నెల ఆఖరి ఈ రోజు ఎట్లా గడిచేది? రోజు గడవకుండా ఉండదుగా! కాని తను హృదయంలో ఇంత కుళ్లునూ, నీచాన్నీ, పెట్టుకొని రోజును గడపటమేమిటి? నెలలో ఒక్క రోజైనా ఆత్మకు సంతృప్తి కలిగేట్టు నిజాయితీగా జీవితాన్ని గడపలేడా?

ఇటువంటి ఆలోచనలతో కాంతారావు ఇంటికి వొచ్చాడు. బావమర్దికూడా అతని వెంటే ఇంటికి వొచ్చాడు.

భోజనాలుచేశాక అందరూ పడుకున్నారు. అప్పటికి కాంతారావు రెండో పిల్లవాడు మేలొ్క ని ఉన్నాడు.

"నాన్నా? అని పిలిచాడు కాంతారావు రెండో కొడుకు.

"యేమిట్రా?"

"చిల్లర మార్చావా?"

"ఎందుకూ?"

"పంతులుగారు రేపు ఉదయం తప్పకుండా జీతం పట్టుకు రమ్మన్నాడు."

కాంతారావు సందిగ్ధావస్థలో పడ్డాడు. వారిలో చిల్లర మార్చినట్టు చెప్పటమా? మానటమా? చిల్లర మార్చినట్టు చెబితే రేపు ప్రొద్దున జీతం ఇవ్వమని కూర్చుంటాడు. మార్చలేదంటే మెదలకండా పూరుకుంటాడు. తాను చిల్లర మార్చాడు అని చెప్పినా 'మార్చలేదు' అని చెప్పినా అబద్ధం ఆడినట్టే—ఎందుకంటె అసలు తన దగ్గర నోటే లేదు. కాని తాను అబద్ధ ఆడితే యేం? ఇవ్వాళ ఆడిన అబద్ధాలలో ఇది కూడా ఒకటి. రే ప ట్ను ం చీ ని జా యి తీ గా బ్రతకొచ్చు.

కాని కాంతారావు యేం మాట్లాడలేదు.

ఆ పిల్లవాడు సమాధానం కోసం ఎదురుచూసి చూసి నిద్రపోయాడు.

(10 వ పేజీ తరువాయి)

శశి ఆ కిందటివారం వాళ్ళ నాన్నగారితో అదేదో పేరుపడ్డ ఇంగ్లీషు సినిమా కెళ్ళిందట! అట్లా సినిమాలు చూస్తుంటే తొందరగా భావవస్తుందని ఎక్కువగా హిందీ సినిమాలకుగూడా తీసుకెళ్తూంటారటాయన.

మరెప్పుడు ఒకరోజు నదిపక్క గడ్డిబీళ్ళలో కూచునుండగా శశి అమాంతు అడిగింది శేఖరాన్ని "శేఖర్! చదువైపోయినాక మనిద్దరం పెళ్ళిచేసుకుందామా?" శేఖరానికి పక్కన కనిపిస్తున్న నీళ్ళన్నీ తనమీదవచ్చి పడ్డట్టైంది. పైన ఆకాశము చుట్టూ ఒత్తుగా పెరిగిన పచ్చటి గడ్డిమొక్కలు తప్ప మరేమి కనిపించడంలేదు.

కొంతసేపైనాక నదిలోకి బెడ్డలు విసిరేస్తూఅన్నాడు "పెళ్ళా! పెళ్ళంటే ఏమిటో నాకు తెలియదే? నీకేమైనా తెలుసునా?" శశి దీనికి సమాధానం చెప్పలేదు. "మేం నాయుళ్ళంగా?" ఉన్నట్టుండి అన్నాడు శేఖరం. "అయితే ఏం?" అంది శశి. "మీరు బ్రాహ్మలుకదూ?" చాల నెమ్మదిగా నేలవంకచూస్తూఅన్నాడు శేఖరం. మీవాళ్ళొప్పుకుంటారా?" 'మావాళ్ళొప్పుకుంటే మీవాళ్ళొప్పుకుంటారా?" శశి నవ్వింది. "మావాళ్ళు నేనేదిచెప్తే అది ఒప్పుకుంటారు!" "మావాళ్ళూ ఇంతవరకూ ఏదీ కాదనలేదు గాని."

ఆ లేతగుండెలు రెండూ తమ కందనిలోతులో ఈదుతూ చీకటిపడేవరకూ గింజుకుంటూనేవున్నాయి. అక్కరు అప్పన్న వెదుక్కుంటూవచ్చి వెంటబెట్టుకు పోయేదాక ఇంటికిపోవాలనిపించలేదు.

శేఖరం మనసులో కలవరం బయలుదేరింది. ఎందుకు అన్నాను అట్లా. 'ఊ' అంటే పోయేదిగదా? ఎంతసేపో తన్నుకున్నాడు ఒంటరిగా కూచుని. అదే అనుకుంటాడు ఇప్పుడుగూడా.

* * * *

వేసంగి శలవు లిచ్చారు. శేఖరం వాళ్ళింటికి ఎందుకో ఎక్కువగా వెళ్ళలేక పోతున్నాడు. స్కూలుండగా సాయంత్రం స్కూలునించే పోయేవారిద్దరూ. ఇప్పుడు ఒంటరిగా పనిగట్టుకుని వెళ్ళాలంటే ఏమిటోగా అనిపించేది.

కొన్ని నెలల్లోనే శశిలో తను ఊహించలేనంత విపరీతమైన మార్పురావడం ఆశ్చర్యంతో గమనిస్తూనేవున్నాడు శేఖరం. ఇప్పుడు తనతో తోటల్లోకి రావడంలేదు. ఇంట్లోనైనా అంత చనువుగా వుండటంలేదు. అదివరకులేని మర్యాదలు, ఎవరో కొత్తమనిషి వస్తేచేసినట్టు...తను పెద్దవాడవుతున్నాడా? అనుమానం కలిగింది అమాంతంగా. పెద్దవాడైతే ఏపనైనా తన ఇష్టమొచ్చినట్టు చేయవచ్చుకదూ? ఏదో సంతోషం కలిగింది తను పెద్దవాడవుతున్నాడనుకోడానికి. ఇంకా ఎంతతొందరగా అయితే అంత మంచిది. అయితే శశికి మళ్లే తన దుస్తుల్లో మార్పులేదే! పాంటు కుట్టించమని సరదాపడి అడిగితే ఎందుకు పోవోయ్ అన్నారు ఇంట్లో.

ఈ అనుమానాలన్నిటకీ తను సొంతంగా సమాధానాలు చెప్పకోలేడని తనకు తెలుసు. మరెవరినీ అడిగే అనుమానాలు కావనిగూడా తెలుసు. ఒకవేళ అడిగినా తన కర్థమయ్యేట్టు సరిగా చెప్పగలవాళ్ళుండరు. సమయమొచ్చినప్పుడు నీకే తెలుస్తుందిలే - అనే ఒక్క సమాధానంతో సంతృప్తిపరచాలని ప్రయత్నిస్తారు. అలుతే ఆ సమయంరాబట్టే అతడికి ఈ అనుమానాలు కలుగుతున్నాయేమో అనే ఆలోచన ఎవరికీ కలుగదు. తెలియడమైతే ఎట్లాగో తెలుస్తుంది. ఆ తెలుసుకునే విధానములోనే ఉంటుంది అతడి ముందు విధిఅంతా అనేది చాలా కొద్దిమందికే తెలుసు.

రెండు నెల్ల శెలవుల్లోనూ ఇరవైరోజులు అయిపోయినాయి. ఈ ఇరవైరోజుల్లోనూ తను రెండుసార్లు మాత్రమే వెళ్ళాడక్కడికి. ఈ రెండు సార్లకీ ఒక్కొక్కదానికోసం కనీసం అరడజను సార్లైనా ప్రయత్నించుంటాడు.

శేఖరం మామ్మ కాకినాడ వెళ్తూ అతణ్ని తోడు రమ్మంది. వాళ్ళమామ్మని దిగబెట్టి పినతండ్రిగారింట్లో వారం రోజులుమకాం వేసాడు - హార్బరు అదీ చూడడానికని. కాలేజీలు, స్కూళ్ళు అన్నీ మూసేసిన రోజుల్లో కాకినాడలో అంతకంటె ఎక్కువరోజులు ఉండలేక పోయాడంటే అసహజంకాదు.

ఊళ్ళోకివచ్చిం తర్వాత గూడా శశి వాళ్ళఇంటికి

వెళ్ళలేదు. ఇంక పదిరోజుల్లో స్కూళ్ళు తెరస్తారనగా రిజల్ట్సుకట్టారు. ముందు శశిపేరు చూసాడు. ఫిఫ్త్ ఫారమ్‌లో తప్పిన వాళ్ళపేర్లల్లో ఇద్దరిపేర్లూ లేవు. స్కూలునించి సరాసరి క్రిష్ణవైపు దారిబట్టాడు. బ్రిడ్జిమీద వంతెన మీదుగా వెళ్ళవలసివచ్చింది. క్రిష్ణకి అప్పుడే నీళ్ళువచ్చేసాయి. ఈ వార్త శశికి తొందరగా చెప్పాలి. అతడు ఆరాటుపడుతున్న కొద్ది అనవసరంగా ఆలశ్యమై పోతున్నట్లుంది.

మనుషులెవరూ లేనిచోట్లల్లాచూసి పరిగెత్తుతూ - ఎవరైనా వస్తుంటే మామూలుగా నడుస్తూ ఆలుపు తీర్చుకుంటూ తోటచేరుకున్నాడు. మరొక్క నిముషంలో శశిముందు నిలుచుని ఈ సంతోష వార్త చెప్తాను. నన్నెంత మెచ్చుకుంటుంది శశి. జాగ్రఫీలో భయంగా ఉందన్నదికాదూ? అంతే కాదు - తను ఆనర్సుక్లాసులో పాసయ్యానని గూడా చెప్పాలి.

వాళ్ళ నాన్నగారు వసారాలో చేతులపడకకుర్చీలో కూచుని ఏదో రాసుకుంటున్నారు. తనంటే ఆయనికెంతో ఇష్టం. ఎంత ఆప్యాయంగా మాట్లాడతారు! నెమ్మదిగా దగ్గిరికి వెళ్ళాడు. కొద్ది సేపు నాపరాతి వంకచూస్తూ నిలబడ్డాడు. తరవాత కొంచెం సద్దుచేసి అన్నాడు "శశి ఏదండీ?"

ఆయన తలెత్తాడు "ఓ నువ్వా - రా కూర్చో" పక్కనున్న స్టూలుదగ్గిరగా లాగాడాయన "చాలారోజులకి వచ్చావే! ఇన్ని రోజులున్నించీరా లేదేం?" శేఖరం అణుచుకున్న ఆత్రం అగుపించకుండా ప్రయత్నిస్తూ కాకినాడ వెళ్ళివచ్చిన సంగతి చెప్పిఅన్నాడు "పొద్దున్నే రిజల్ట్సుకట్టారు. శశి నేనూ పాసయ్యాం." ఓ అలాగా! రిజల్ట్సుచూడగానే ఇటువచ్చేసావన్నమాట...చాలా సంతోషం! శశి ఇక్కడఉంటే మనకందరికీ మంచి టీ పార్టీ ఇచ్చేది. అన్నాడాయన. శేఖరం ఇక ఆపలేని ఇందరితో "ఏం ఎక్కడికెళ్ళింది?" మూడుమాటలూ ఒక్క ముద్దలా ఉచ్చరించాడు.

"శశికి పెళ్ళయింది. ఎణ్ణాళ్ళకి విజయనగరమెళ్ళింది. వాళ్ళమ్మగూడా వెంట వెళ్ళింది" "పెళ్ళిలో నువ్వులేవని చాలా అనుకుంది శశి. నీకు కబురంపడానికే వీల్లేకపోయింది. అంతా అనుకోకుండా అయిపోయింది." పెద్ద గడియారం పదిగంటలు కొట్టింది. సుత్తిదెబ్బలు-పదిసుత్తిదెబ్బలు-తన గుండెమీద...ఇంకా ఇంకాసుత్తిదెబ్బలు పడుతూనే వున్నాయి. గడియారం ఎడతెరిపి లేకుండా గంటలు కొట్టూనేవుంది.

(సశేషము)



కణవనే కణ్ కండ దైవంలో ఒకదృశ్యం